ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారానికై పనిచేస్తా

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. గార, పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ఆఫ్ షోర్ రిజర్వాయర్ ను పూర్తి చేస్తాం

రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు హామీ

విశాలాంధ్ర-పలాస: వాతావరణంలో చోటుచేసుకుంటున్న తీవ్రమైన మార్పులకు ప్రధాన కారణం మనమేనని, మనం విచ్చలవిడిగా వాడి పారేసే ప్లాస్టిక్ భూతంలా మారి పర్యావరణాన్ని నాశనం చేస్తోందని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పలాస కాశీబుగ్గలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని ఆయన ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర జిల్లా కార్యక్రమంలో భాగంగా శనివారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ జీడిపిక్క బొమ్మ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పలాసను వ్యాపార, విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, రూ.120 కోట్లతో

పూండి-డోల రోడ్డు, పలాసలో కేంద్రీయ విద్యాలయం, విమానాశ్రయం, రూ.48 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పలాస చాలా చైతన్యవంతమైన ప్రాంతమని, ఇక్కడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారని, అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రత పట్ల చిత్తశుద్ధిని నిరూపించు కుంటున్నాయని అన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో కలిసి రోడ్ మ్యాప్ రూపొంది స్తున్నామని తెలిపారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, ప్రతి వీధి శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవు తుందని చెప్పారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, వేసవిలో మున్సిపాలిటీకి నీటికష్టాలు తీర్చిన మంత్రు లకు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టాల్లను సందర్శించారు. మహిళలకు జ్యూట్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అందరూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఆర్డీవో గ్రంధి వెంకటేష్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు, టిడిపి నాయకులు లోడగల కామేష్ యాదవ్, గురుటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, డొక్కరి శంకర్, దడియాల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలనావ్యవస్థలో రెవెన్యూ శాఖ కీలకం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రభుత్వ పాలనావ్యవస్థలో రెవెన్యూ శాఖ కీలకమని ఇందులో పనిచేసే ఉద్యోగులు రేయింబవళ్ళు పనిచేస్తూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరితో ఉంటారని దీన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ముందుకు వచ్చి మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం ఎంతో ముదావహం అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఆధునీకరించిన రెవెన్యూ అతిథి గృహం ని రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు, అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులు అంకితభావంతో పనిచేయటం వల్ల భూమి సమస్యలు లేని జిల్లాగా శ్రీకాకుళం జిల్లాను తయారుచేస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం జిల్లా సమగ్రాభివృద్ధికి బాటలు వేసే మొదటి శాఖ రెవెన్యూ శాఖ అని కొనియాడారు. శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఎన్నో ఏళ్లుగా చక్కని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి ఒక

మోడల్ గా శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ శాఖ నిలుస్తుందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రెవెన్యూ శాఖ కుటుంబ సభ్యులు అంతా వినియోగించికోవాలని కలెక్టర్ కోరారు. 20 రకాల వైద్య పరీక్షలు ఈ క్యాంప్ లో ఏర్పాటు చేయడం వల్ల ప్రతీ ఒక్కరూ విధిగా ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు కె. శ్రీరాములు బి.వి.ఎస్.ఎన్.రాజు, పోధిలాపు శ్రీనివాసరావు, ప్రవల్లిక, కలెక్టరేట్ పరిపాలన అధికారి గుడ్ల సూర్యనారాయణ, రెవిన్యూ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గౌతు శిరిష

విశాలాంధ్ర-పలాస: ఆర్టీసీ ప్రయాణికులకు మరింత సేవలను అందించేందుకు కృషి చేస్తున్నదని, దీనికై నూతన బస్సులను ఏర్పాటు చేస్తుందని దీనిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం పలాస ఆర్టీసీ కాంప్లెక్ వద్ద విశాఖపట్నం నుంచి ఇచ్చాపురం ఒకటి, పలాస నుంచి విజయవాడకు వెళ్లే రెండు ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తొందరలోనే మహిళలకు ఇచ్చిన ఉచిత ఆర్టీసీ బస్సు పథకం ప్రారంభించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణ, ఎం.నరేంద్ర, డొక్కరి శంకర్, డిపో మేనేజర్ ఆర్, సీతారాంనాయుడు, డిప్యూటీ మేనేజర్ సి.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్షిరామ్ 91 వ జయంతి

కొత్తూరు లో బీఎస్పీ పార్టీ వ్యవస్థాపన

విశాలాంధ్ర-కొత్తూరు: బహుజన రాజ్యాధికార సిద్ధాంతకర్త కాన్షీరామ్ 91వ జయంతి కొత్తూరు మండలం మహేర్తాపురం గ్రామంలో ఘనంగా జరిగింది. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం బౌద్ధ సాంప్రదాయ పద్ధతిలో ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి కృష్ణా రావు నిర్వహించడమైనదని, తొలుత తథాగత గౌతమ బుద్ధుని చిత్రపటానికి బోధిసత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ వారి చిత్రపటాలకు పూలుతో అలంకరించి బుద్ధ వందనం, త్రిశరనాలు, పంచశీల పఠించి కార్యక్రమానికి విచ్చేసిన వారందరిచేత పలికించిరి ఈకార్యక్రమంలో నాస శివశంకర్ తో పాటు బి సి, యస్ సి లు ముఖ్యంగా మహిళలు అధికసంఖ్యలో పాల్గొనడం విశేషం.

సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన స్థానిక ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో శనివారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు బహిష్కరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి స్థానిక సంస్థలైన పంచాయతీ అభివృద్ధి పనులకు అంచనాలు తయారు చేయకుండా, అభివృద్ధికి సహకరించని మండల పంచాయతీరాజ్ అధికారులు, ఇతర అధికారుల తీరుకు నిరసనగా, ఎంపీటీసీల గౌరవ వేతనం చెల్లించని కారణంగా సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తూ ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ తీర్మాన కాపీని స్థానిక ఎంపీడీవో పి.జయంత్ ప్రసాద్ కు జడ్పిటిసి పాల వసంత రెడ్డి, ఎంపీపీ మేరుగ రాజేశ్వరి, వైస్ ఎంపీపీ నక్క చింతామణి తదితరులు అందజేశారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను కూటమి ప్రభుత్వం ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని దుయ్యబట్టారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని దీనికి సమాధానం ఎవరు చెప్తారని ప్రశ్నిస్తూ బయటకి వెళ్ళిపోయారు. అంతకుముందు కోరం లేక రెండు గంటల పాటు ఆలస్యంగా సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. కార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు, అర్జునుడు పాల్గొన్నారు.

బుడుమూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం : నలుగురు మృతి

విశాలాంధ్ర-రణస్థలం: శ్రీకాకుళం జిల్లా, బుడుమూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ప్రమాదంలో నలుగురి దుర్మరణం పాలయ్యారు. పాతపట్నం మండలం లోగిడి గ్రామం నుండి విశాఖపట్నం కారుతో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక తల్లి ఇద్దరు కొడుకులు దుర్మరణం కాగా ద్విచక్ర వాహనంతో వెళ్తున్న వాహనదారుడు దుర్మరణం లావేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మా మనికేశ్వరి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు వితరణ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన సావిత్రి దొళాయి కిడ్నీ వ్యాధితో బాధపడడమే కాకుండా ఆమె కుమార్తు కూడా కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేసుకుంటున్నాడు. సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న "మా మనికేశ్వరి హెల్పింగ్ హాండ్స్" సభ్యులు స్పందించి శుక్రవారం ఆ కుటుంబానికి రూ. 10,500లు ఆర్థిక సాయం అందజేశారు. మరింత మంది దాతలు సావిత్రి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మా మానిక్యేశ్వరి హెల్పింగ్ హాండ్స్ సభ్యులను గ్రామ పెద్దలు, యువకులు అభినందించారు.

మా మంచి ఉపాధ్యాయుడు మాకు కావాలి..

- ప్రధాన ఉపాధ్యాయులు వద్దంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన
- 3వ రోజుకి చేరిన పెద్దసానలో ఉద్రిక్తత

విశాలాంధ్ర-టెక్కలి: మా మంచి ఉపాధ్యాయుడు మాకు కావాలంటూ పాఠశాల ఆవరణంలో శనివారం విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన తెలిపారు. మండలంలో పెద్దసాన గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఇటీవలే పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విద్యాశాఖ అధికారులు ఆయనను సస్పెండ్ చేయడం విషయం రెండు రోజులుగా అందరికీ తెలిసినదే. అయితే రోజు రోజుకి పెద్దసాన గ్రామం సమస్య ఒక్క దిక్కు నుండి మరో దిక్కుకు మారుతూ వస్తుంది. గురువారం జరిగిన సంఘటన శుక్రవారం హోలీ సందర్భంగా సెలవు దినం అవడంతో శనివారం పాఠశాల ఒంటిపూట బదులను ప్రారంభించేందుకు ఉపాధ్యాయులు పాఠశాలను తెరవాలని ప్రయత్నించారు. విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాఠశాల తెరవడానికి వీలులేదంటూ నిరసనకు దిగారు. విద్యార్థుల తల్లిదం డ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు ఉపాధ్యాయుడిని సస్పెండ్‌చేయడం సరికాదని, ప్రధానోపాధ్యాయులకు సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడికి కొన్ని విషయాలలో విభేదాలు వచ్చి ఇలాంటి సంఘటన జరిగిందని విద్యార్థిని తల్లిదండ్రులు అంటున్నారు. అసలు తల్లిదండ్రులకు గ్రామస్తులకు ఎలాంటి విచారణ చేయకుండా సస్పెండ్ చేయడం సరికాదని వాపోతున్నారు. దీనికి అంతటికీ కారణం ప్రధానోపాధ్యాయులు నేతాజీ ఏ కారణమని, ఆయన ప్రవర్తన, మాటతీరు కూడా గ్రామస్తులతో సరిగ్గా లేదని మండిపడుతూ.... పాఠశాల వద్ద ఆయన దిష్టిబొమ్మతో గ్రామస్తులు విద్యార్థులు ర్యాలీ చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఏది ఏమైనప్పటికీ ఈ సమస్య పరిష్కారం అవ్వాలంటే ఉన్నత అధికారులు ఈ విషయంపై స్పందించి ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో లోతుగా దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

అవినీతి అక్రమాలు నివారణే లక్ష్యంగా సిఐఎస్ఎఫ్ సైకిల్‌యాత్ర

విశాలాంధ్ర-సోంపేట: దేశ అంతర్గత భద్రతలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న సిఐఎస్ఎఫ్ ఏర్పాటై 55 ఏళ్లు పూర్తా చేసుకుని ప్రస్తుతం 56వ ఏడాదిలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అవినీతి అక్రమాల నివారణపై దేశంలోని తీర ప్రాంతంలో ప్రజాచైతన్యం కోసం సైకిల్ యాత్ర ద్వారా కృషి చేస్తున్నట్లు సీనియర్ కమాండెంట్ మహమ్మద్ హామీఫక్ పేర్కొన్నారు. సైకిల్‌యాత్రకు నేతృత్వం వహిస్తున్న ఆయన శనివారం రాత్రి సంస్కారభారతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన సీఐఎస్ఎఫ్ సభా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సోంపేటకు చెందిన రోటరీక్లబ్ ప్రతినిధులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పంచాయతీ ప్రతినిధులు ఇతర ప్రముఖులతో కూడిన సభలో హనీఫక్ మాట్లాడుతూ దేశ భద్రతను కంటికి రెప్పలా కాపాడడంలో గత ఐదు దశాబ్దాలకు పైగా సిఐఎస్ఎఫ్ కృషి అసాధారణమైనదని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన సీఐఎస్ఎఫ్ ఈ ఏడాది దేశంలోని సుమారు 5600కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఎంతో ఉపయుక్తకరమైన అక్రమ ఆయుధాల రవాణ, అక్రమ మానవ రవాణా,స్మగ్లింగ్, తదితర అనేక అవినీతి వ్యవహారాలపై ప్రజాచైతన్యానికి నడుం బిగించిందన్నారు. పశ్చిమ బెంగాల్‌లోను, బకాలిలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభించబడిన సీఐఎస్ఎఫ్ సైకిల్‌యాత్ర కన్యాకుమారి వరకు కొనసాగుతుందని వివరించారు. పర్యావరణ సంరక్షణ, వృక్ష సంపదను కాపాడుకోవడం దేశ ప్రధాని నరేంద్రమోడీ తలపెట్టిన బేటీ బచావో బేటి పడావో కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు వెళ్లే ప్రయత్నంలో భాగమే ఈ సైకిల్‌యాత్ర అని పేర్కొన్నారు. సోంపేటకు చేరుకున్న సైకిల్‌యాత్రి కులకు ఘనంగా స్వాగతంపలికారు. ఎస్సై లోవరాజు గ్లూకోజ్ బాటిళ్లను అందించగా స్థానిక సర్పంచ్ ప్రతినిధి శరత్‌బాబు బిస్కెట్ ప్యాకెట్లును అందజేశారు.రోటరీ క్లబ్ ప్రతినిధులు, సంస్కారభారతి యాజమాన్యం వసతి సౌకర్యం కల్పించారు. అలాగే లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తమ సహకారాన్ని అందించారు. సభా కార్యక్రమం ప్రారంభంలో ప్రముఖ నృత్య కళాకారిణి బిందుమాధవి ఆధ్వర్యంలో బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చలపతిరావు, లయన్స్‌క్లబ్ ప్రతినిధి గోపి, సర్పంచ్ ప్రతినిధి శరత్‌బాబు, సంఘ సేవకుడు జగదీష్ పట్నాయక్, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో చురుకుగా స్వచ్ఛంద్రా కార్యక్రమం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమాన్ని శ నివారం నిర్వహించారు. వర్సిటీలోని ముళ్ల పొదలను తొలగించి, నీటి నిల్వ ఫాయింట్లను, అంతర్గత కాలువలను శుభ్రం చేశార . అలాగే పలు ట్రీ గార్డ్లను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ ఎస్.ఉదయ భాస్కర్, డాక్టర్ సీహెచ్.రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ డి.వనజ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ డాక్టర్ గా సి హెచ్ సాయి గీత..

ఎంఈఓ రాంబాబు

విశాలాంధ్ర-హిరమండలం: మంచి వైద్యాధికారుల సరసన బెస్ట్ డాక్టర్ గా హిరమండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రవైద్యా ధికారి దా సి హెచ్ సాయి గీత అని మండల విద్యా శాఖాది కారి కిలారి రాంబాబు పేర్కొన్నారు. శనివారం హిర మండలం లోని న్యూ బేరేజ్ సెంటర్ లోని తారక రామా పంక్షన్ హాల్ లో దా. సాయి గీత వీడ్కో లు సభ ను ఏర్పాటు చేశారు, ఈసందర్భంగా ఎందరో వైద్యులు, మండలస్థాయి అధికారులు మధ్యన సభ నిర్వహించడం జరిగింది, ఈసందర్భంగా వక్తలు మాట్లాడు చూ ఎందరో మంచి వైద్యులు హిర మండలం పి హెచ్ సి లో పనిచేసి బెస్ట్ డాక్టర్ లుగా పేరు తెచ్చు కున్నారని అలాంటి కోవకే చెందిన మన వైద్యా ధికారి డాక్టర్ సాయి గీత అని పేర్కొన్నారు, పీజీ గైనిక్ విభాగం లో కి ప్రవేశిస్తున్న మన వైద్యాధి కారి సాయి గీత కు మనదీవెనలు పుష్కలం గా అందుజేద్దామని కొనియాడారు 3 ఏళ్ళ లో ఎన్నో ఒడిదు దుకులు ఎన్నో రాటు పోట్లు మధ్య మంచి సేవలు హిర మండలం గర్భిణీ లు చిన్న పిల్లలు పొంది ఉన్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ హనుమంత్ రావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిశీలించండి

ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు అధికారులు దృష్టికి తెచ్చేటప్పుడు అధికారులు పరిష్కరించాలని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం జలుమూరు మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందని దీనికి అధికారులు సమన్వయంగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కర్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షించేందుకు అడుగులు వేస్తుందని అన్నారు. రాజకీయాలకతీతంగా మండల అభివృద్ధిని కృషి చేయాలని పాలకులకు సూచించారు మండల అధ్యక్షులు వాన గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో కొమరాపు అప్పలనాయుడు, తాసిల్దార్ జన్ని రామారావు, పంచాయతీ విస్తరణ అధికారి ఉమామహేశ్వరరావు, వైద్యాధి కారులు ఇంజనీరింగ్ అధికారులు పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-పోలాకి: గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీవో రవికుమార్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం పోలాకి మండల స్థాయి అధికారులు ప్రభుత్వ ఆసుపత్రి తహశీల్దారు కార్యాలయం, వెలుగు కార్యాలయం, పిరియా గ్రహారం, కోడూరు, పిన్నింటి పేట పరిసర ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకే మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు అందరూ పాటుపడాలన్నారు. ముందుగా ర్యాలీలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్ స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ లక్ష్మీనారాయణ ఏపీఎం రాజారావు ఏపీవో రమణారావు ఈవోపిఆర్‌డి పద్మావతి ఏవో సూర్యప్రకాష్ మండల నాయకులు ఎం. వెంకటప్పలనాయుడు ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ పంచాయతీ సెక్రెటరీ చందర్రావు లుకలాపు రాంబాబు అంగన్వాడి కార్యకర్తలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కవిటి మార్కెట్లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై షాప్ యజమానులకు వినియోగదారులకు అవగాహన కలిగించారు. క్లాత్ బాగ్స్ పంపిణీ చేశారు కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మాజీ జెడ్పీటిసి బి. రమేష్, ఈవో వీరభద్ర స్వామి,ఏపిఓ టి. మోహనరావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తో ఆరోగ్యవంతమైన సమాజం

- ప్లాస్టిక్ సంచులు వాడకం మానేద్దాం
ప్రజల ఆరోగ్యాన్ని కాపాడదాం..
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో ఎమ్మెల్యే ఎంజీఆర్..

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: నియోజవర్గ కేంద్రంలోని పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.పట్టణాలు, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్కులు వంటి ప్రదేశాలలో పరిసరాల పరిశుభ్రత చేపట్టాలన్నారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది బహిరంగ ప్రదేశా ల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వినియోగదారులు రీయూజ్ కవర్లు,సంచులు వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ను శుభ్రంగా ఉంచాలని, అవసరమైన మరమ్మతులు నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆముదాలవలస లక్ష్యంగా సాగుదాం

మున్సిపల్ చైర్ పర్సన్ గీత

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛతకు ప్రాధాన్య త ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీతా సాగర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత వలన ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకోవచ్చు అని వివరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిరో ధించాలని తెలిపారు. ప్లాస్టిక్ వల్ల వచ్చే దురాగతా లను అనర్థాలపై అవగాహన కల్పించారు. స్వచ్ఛతను ఆమదాలవలస మొదటి స్థానంలో ఉండాలని అందుకు అందరు సహకరించాలని టీడీపీ నాయకులు వార్డించార్జిలు బోరా గోవిందరావు, సంపద రావు మురళీధర్‌రావు, మురళీధర్ యాదవ్, ఇంజరాపు విశ్వనాథం, బోయిన సునీత, తదితరులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నారని తెలిపారు. ముందుగా స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం కార్యాలయావ రణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న డ్వాక్రా మహిళలకు గన్ని బ్యాగులను అందించారు. కార్యాలయంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పిలుపు నిచ్చారు.

నిషేధిత ప్లాస్టిక్ నిషేదిద్దాం...

ఆర్డీవో ఎం కృష్ణమూర్తి

విశాలాంధ్ర-టెక్కలి: స్వచ్ఛ ఆంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ అడుగు వెయ్యాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక డివిజనల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. (ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం కూడా సమాజం అందరి బాధ్యతని, ప్లాస్టిక్కు నిర్లక్ష్యంగా కాలువాలలో పడేయడం వల్ల నీరు నిల్వ ఉండిపోవడం దోమలు పెరగడం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆర్డీవో కృష్ణమూర్తి హెచ్చరించారు. స్వచ్ఛ టెక్కలి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వ్యర్థాలు తడి చెత్త పొడి చెత్త దానిపై ప్రజలకు కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, కార్యాలయం సమీపాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, ఎంపీడీవో సిహెచ్ లక్ష్మీబాయి, పంచాయతీ ఈవో జగన్నాథ రావు, అంగన్వాడి ప్రాజెక్టు అధికారి శోభారాణి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ పాత్రల్లో ఆహారం హానికరం...

ఎంపిడిఓ, తహసీల్దార్

విశాలాంధ్ర- హిరమండలం: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ప్లాస్టిక్ పాత్రల్లో ఆహారం హానికరం అని స్టీల్,పింగాని, మట్టి పాత్రలు శ్రేయస్కారం అని ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్‌రావు, తహ సీల్దార్ ఎన్ హనుమంత్ రావు లు అన్నారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధం అని. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది బహిరంగ ప్రదేశాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేప ట్టాలని, అందులో ప్రజలను, విద్యార్థులను భాగస్వాము లను చేసుకోవాలని సూచించారు. వినియోగదారులు రీయూజ్ కవర్లు,సంచులు వినియోగించి పర్యావరణ మును కాపాడాలని బహిరంగ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో హిరమండలం ఈఓటి హరికృష్ణ, శుభలయ ఆర్ ఆర్ సర్పంచ్ లంక రోజరాణి, ఎంపీడీఓ చింతాడ బుడ్డెమ్మ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే నేల సారవంతం

విశాలాంధ్ర - కవిటి : ప్రకృతి వ్యవసాయంతోనే నేల సారవంతమవుందని ఎడిషనల్ డిపిఎం ధనుంజయ, ఏపిఎం గోవింద్ లు అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో మండల స్థాయిలో ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా వారు మాట్లాడుతూ నేల సారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, అది సేంద్రియ ఎరువులతోనే సాధ్యమని తెలిపారు సేంద్రీయం ద్వారా 18 నుంచి 30 రకాల విత్తనాలతో నవదాన్యాలు సాగుద్వారా ప్రధాన పంటకు 59 రకాల పోషకాలు అందుతాయని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఎంటి జె. తులసయ్య, ఐసిఆర్పి స్వాతి, సంతోషి, రైతు సేవా కేంద్ర సిబ్బంది, వీవోఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను అమలు చేయాలి

- అధికారులంతా కష్టపడి పనిచేయాలి
- జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి శశిభూషణ్ కుమార్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి శశిభూషణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ లతో కలిసి ఆయన సమీక్షించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి శశిభూషణ్ కుమార్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా వివరాలను తెలియజేశారు. బహుదా ఓపెన్ హెడ్ చానల్ పైన తెలియజేశారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు శుభ్రం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మూలపేట పోర్టు పై మాట్లాడుతూ భూ సేకరణ పూర్తి అయ్యిందని, జూలై 2025 నాటికి ఒక బెర్త్ పూర్తి అవుతుందని, పోర్టులో ఇప్పటికే కొన్ని పనులు పూర్తి అయినట్లు చెప్పారు. మూలపేట పోర్టు వద్ద లాజిస్టిక్ హబ్ గా అభివృద్ధి చేయుటకు 8 వేల ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. నదుల అనుసంధానం, బహుదా నది పై ప్రాజెక్టులు, హిరమండలం రిజర్వాయర్, తదితర పనుల పురోగతి వాటి ప్రస్తుత పురోగతి పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జ్ అధికారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047కు అనుగుణంగా ప్రతీ జిల్లాకు ఇప్పటికే తయారైన కీలక నిర్థేశిత లక్ష్యాలను అమలు చేయాలని ఆదేశించారు.

వేసవి ప్రణాళిక

తాగునీరు ట్యాంకులు, పైపు లైన్లు ద్వారా సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఉద్దానం ప్రాజెక్టు-1 పూర్తి అయిందని, ఉద్దానం-2 జల్ జీవన్ పనులు సత్వరమే పూర్తి చేసి ఉద్దానం ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. ఆర్డబ్ల్యుఎస్ లో 243 పనులు మంజూరు కాగా ఆ పనులు ప్రారంభించినట్లు ఎస్ఈ చెప్పారు. అన్ని గ్రామాలు ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా తయారు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీలి పై పిడి సుధాకర్ మాట్లాడుతూ జాబ్ కార్డులు, పని దినాలు, వేతనాలు పంపిణీ, పల్లె పండుగ పనులు, తదితర పనులుపై వివరించారు. వచ్చే యేడాది పనులు గూర్చి ప్రత్యేక అధికారి అడుగగా పనులు గుర్తించి వాటిని చేపడతామని పిడి చెప్పారు. ఇంకుడు గుంతలు, కంపోస్టు పిట్స్, కిచెన్ గార్డెన్ లో లక్ష్యాల ప్రగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు. డిసిహెచ్ డాక్టర్ కళ్యాణ్ బాబు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులకు ఎలాంటి కొరత లేకుండా మందులు సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. డయాలసిస్ కు వెళ్లేందుకు రవాణాకు ఇబ్బందిగా ఉందని, వారికి బస్ పాసులు ఇస్తే బాగుంటుందని చెప్పారు. వల్మనాలజికి సపరేట్ గా ఒక బ్లాక్ ఉంటే బాగుంటుందని జిజిహెచ్ సూపరింటెండెంట్ షకీలా కోరారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే సమయంలో జాతీయ రహదారిపై అత్యవసర వైద్యానికి ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎంవిఐ గంగాధర్ తెలిపారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, వికసిత్ భారత్, రాష్ట్ర జిడిపి, జిల్లా జిడిపిలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు కృష్ణమూర్తి, డిఎఫ్ఓ ఎస్. వెంకటేష్, ఉప కలెక్టర్లు పద్మావతి, అప్పారావు, లక్ష్మణమూర్తి, సివిల్ సప్లయ్ డిఎం వేణుగోపాల్, డిటిసి ఎ. విజయ సారధి, ఎపిఈపీడిసియల్ ఎస్ఈ కృష్ణమూర్తి, భూగర్భ గనుల శాఖ డిడి మోహనరావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, డిఎస్ఓ సూర్య ప్రకాష్, డ్వామా పీడీ సుధాకర్, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎహసాన్ భాషా, జిజిహెచ్ సూపరింటెండెంట్ షకీలా, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జీడి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చేన్నాయుడు

విశాలాంధ్ర - కాశీబుగ్గ : భారతదేశంలో జీడిపప్పు ఉత్పత్తిలో రెండో స్థానం సంపాదించిన పలాస జీడిపప్పు పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు జీడి యాజమాన్యాలు కృషి చేయాలని, అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం స్థానిక ఎస్ఎంసి ఫంక్షన్ హాల్ లో పి సి ఎం ఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాసకు నూతనంగా రానున్న ఎయిర్ పోర్టులో ఎయిర్ కార్గో ద్వారా జీడి ఎగుమతులు, దిగుమతులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని, జీడి వ్యాపారులు కూడా జీడి పరిశ్రమలే కాకుండా జీడి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు నూతనంగా ఆలోచనలు చేసి ఏర్పాటు చేయాలని వ్యాపారులకు పిలుపునిచ్చారు. కేరళ, గోవా ఇతర రాష్ట్రాలలో జీడి పండుతో ఆల్కాహాల్ తయారు చేసి మరింత లబ్ధిపొందుతున్నారని, అదే విదంగా జీడి తొక్కతో రసాయనాలు, ఇలా జీడితో వచ్చిన ప్రతీ వస్తువును వినియోగించుకొని కొత్త ఆలోచనతో కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక కార్మికులు ఆలోచన చేయడం ద్వారా మరింత లబ్ధిపొందవచ్చాన్నారు. వ్యాపారులు, రైతులు, కార్మికులు కలసి కూడిన పరిశ్రమ జీడిపరిశ్రమలను ఏ ఒక్క రంగానికి నష్టం రాకుండా యాజమాన్యాలు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఎయిర్ పోర్టు కావాలనే ఉద్దేశ్యంతో పలాస ప్రాంతంలో ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, కొంత మంది దీనిని దురుద్దేశ్యంతో అడ్డుకోవాలని చూస్తున్నారని, ప్రజలకు, రైతులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైతే తాము రైతులతో అవగాహన సదస్సు నిర్వహించి వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. పలాస జీడీ వెబ్ సైట్ అంతర్జాతీయ స్థాయిలో కనిపించాలన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరావు అచ్చెంనాయుడు మాట్లాడుతూ పలాస అంటే జీడిపప్పు గుర్తుకు వస్తుందని టిటిడికి పలాస జీడిపప్పు వెళ్లడంతో మరింత ప్రాధన్యత లభించిందన్నారు. పలాసలో జీడి పార్కు ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందించి పరిశ్రమల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. జీడి క్లస్టర్ లుగా తీసుకొని రైతులకు నష్టం కలిగిన సమయంలో వారిని క్లస్టర్ వారిగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పలాసలో ఎయిర్ పోర్టు, మూలపేట పోర్టు, బావనపాడు పోర్టు ద్వారా జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. ఐదేళ్లలో కక్షసాదింపు చర్యలతో రాష్ట్రం నష్టపోయిందని, మా ప్రభుత్వం ఆటువైపు ఏ ఆలోచన చేయకుండా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చులు పెట్టాలని పశువుల మంత్రి వర్గం చూస్తుందని ఇంత వరకు మాటల వరకే చెబుతున్నామని ఇక చేతులతో చెబుతామని హెచ్చరించారు. వ్యాపారులు ఎల్లవేలలా గౌతు, కింజరాపు కుటుంభాలు అండగా నిలిచాయని, నిలుస్తాయని అన్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మేహననాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెంనాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు పిసిఎంఎ కార్యవర్గం దుశ్వావాలు కప్పి సన్మానించగా, పిసిఎంఎ నూతన కార్యవర్గానికి మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిఎంఎ అధ్యక్ష కార్యదర్శులు మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకరుప్తా, ట్రెజరర్ మల్లా సంతోష్ కుమార్, జీడి వ్యాపారులు శాసనపురి మురళి, బెల్లాల నారాయణరావు, మల్లా భాస్కరరావు, తరాన రమేష్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మురళీమోహన్ కుమార్

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల అభివృద్ధి అధికారి మురళీ మోహన్ కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలుదు గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు .అక్కడ పనిచేసే రక్షిత నీటి పథకం పనితీరుపై స్థానిక అధికారులకు ప్రజలకు అడిగి తెలుసుకున్నారు సవరకురిడింగ్ గ్రామంలో పారిశుధ్య పనులను నిర్వహించారు. స్థానిక అధికారులు పాలకులు సంయుక్తంగా ఈ కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు ఇచ్చారు. అదేవిధంగా 60 లక్షలతో నిర్మించిన కురిడింగి రహదారిని ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు పంచాయతీ విస్తరణ అధికారి ప్రభాకర్ రావు, స్థానిక సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

డ్రైనేజ్ ను శుభ్రపరచండి... దుర్వాసన నుండి కాపాడండి..

విశాలాంధ్ర - టెక్కలి : డ్రైనేజ్‌ను శుభ్రపరచండి... దుర్వాసన నుండి కాపాడండి అంటూ విద్యార్థులు అంటున్నారు. మేజర్ పంచాయతీలో స్థానిక ఎన్టీఆర్ కాలనీ పాఠశాల సమీపంలో ఉన్న మెయిన్ డ్రైనేజ్ గత కొన్ని సంవత్సరాలుగా మట్టి కూరుకుపోయి, వ్యర్థాలతో నిండి పోయిందని దానిని శుభ్రం చేయాలని విద్యార్థులు శనివారం కోరారు. డ్రైనేజీలో వ్యర్థాలు నిల్వ ఉండడంతో కుళ్ళి భరించలేని విధంగా దుర్గంధం వేస్తుందిని, విద్యా తరగతిలో ఉండ లేక పోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి అధికారులు స్పందించి వెంటనే వీధిలో ఉన్న మెయిన్ డ్రైనేజ్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరచాలని విద్యార్థులు స్థానికులు కోరుకుంటున్నారు.

ఘనంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర చైతన్య ర్యాలీ

విశాలాంధ్ర - కవిటి : లొట్టిపుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పేరిట చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఈ వారం ఉద్దేశం అవాయిడ్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ పునర్వినియోగ పదార్థాలను ప్రోత్స హించండి అంటూ ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత డ్రాయింగ్ కాంపిటీషన్, క్విజ్ కాంపిటీషన్, మొక్కలు నాటించడం, పొడి చెత్తను, తడి చెత్తను వేరుచేసి కంపోసిట్లో వేయడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతమ్నాయుడు, ఎస్ఎంసి చైర్మన్ ఢిల్లేశ్వరరావు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజీ పుట్టుగలో...

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరం మన యొక్క బాధ్యతగా పరిశుభ్రత పాటించి స్వర్ణాంధ్రను సాధిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలని బి జి పుట్టుగ హెడ్ మాస్టర్ బాబురావు అన్నారు. శనివారం పాఠశాల ఆవరణంలో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించిన అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి భూమిని కాపాడండి, నీటిని ఆదాచేద్దాం జీవుల్ని రక్షిద్దాం, పరిశుభ్రత పాటించి ప్రకృతిని కాపాడుతాం, మొక్కల్ని నాటుతూ భవిష్యత్తును రక్షిద్దాం అనే నినాదాలతో గొణప పుట్టుగ పురవీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి హెచ్ఎం బాబురావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనలో ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు సాగాలని అందులో మన వంతు కృషిగా ప్రతి ఒక్కరం నెలలో మూడవ శనివారం బాధ్యతగా మన పాఠశాల పరిసరాలు అలాగే మన గ్రామ పరిసరాలు ఇంటి పరిసరాలను శుభ్రం చేసి తద్వారా స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర సాధిద్దామని అన్నారు.

పివైజిపుట్టుగలో... మండలంలోని వి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని హెచ్ఎం దేవ దాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ వాడకం పై గ్రామస్తులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, ఎస్ఎంసి చైర్మన్ చొంప, వైస్ చైర్మన్ కిరమని, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన వీఎల్ఎస్ఐ టెక్నాలజీ వర్క్ షాపు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం) లో ఈసీఈ విద్యార్థులకు వారం రోజులుగా నిర్వహిస్తున్న వీఎల్ఎస్ఐ టెక్నాలజీ వర్క్షాపు శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్గా హాజరైన సురేష్ మాట్లాడుతూ నూతన సాంకేతికను ఎప్పటికప్పుడు ఆకలింపు చేసుకుంటేనే మెరుగైన అవకాశాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చం ద్రశేఖర్, ఈసీఈ విభాగాధిపతి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి రమణ

విశాలాంధ్ర - జలుమూరు : సోమవారం నుండి జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ శనివారం పరిశీలించారు. మండల కేంద్రము సారవకోట బుడితి పరీక్ష కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. రెండు కేంద్రాల్లో 47 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఆయన తెలిపారు పరీక్ష కేంద్రాలను సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా జలుమూరు మండలం జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జడ్పీహెచ్ఎస్ స్కూల్ తిమడాం చల్లవానిపేట పలు పరీక్షా కేంద్రాల్లో 642 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు.

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కుసుంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లాంక్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల విద్యార్థులకు విద్య ఉపకరణాలు అయినా ప్లాంక్లు పెన్నులు జామెంట్రీ బాక్సు విశాఖపట్నంలోని విశ్రాంత స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ఆర్జి సుబ్బారావు ఆర్థిక సహాయంతో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సురేష్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారాతో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - సోంపేట : కంచిలి మండలం డోలాసాయి గ్రామంలో నాటుసారా కేసుల్లో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.బేబీ తెలిపారు. గ్రామానికి చెందిన జద్దు బుయా, డొలయి రాజు అనే వ్యక్తుల నుంచి 210 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎంపీపీ ఇన్స్పెక్టర్ జీవీరమణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయ భూమి సర్వే చేసి అప్పగించాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూమిని సర్వే నిర్వహించి అప్పగించాలని స్థానిక కూటమి నేతలు, గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఎచ్చెర్లలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి 4.08 ఎకరాలు అప్పట్లో కేటాయించారని, ఇది క్రమేణా ఆక్రమణకు గురువుతున్నట్టు తహసీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. ఆలయానికి ఆనుకుని ఉన్న భూముల్లో కొంత మంది చదును చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక కూటమి నేతలు అక్కడికి వెళ్లి ఆ పనులను అడ్డుకుని, తహసీల్దార్కు ఫిర్యాదుచేశారు. దీంతో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి చదును చేస్తున్న భూమి జిరాయితీగా గుర్తించినట్టు తహసీల్దార్ బి.గోపాలరావు తెలిపారు. తహసీల్దార్ వివరణపై సంతృప్తి చెందని కూటమి నేతలు తమ సమక్షంలో సర్వే నిర్వహించి అప్పగించాలని కోరారు. సర్వే పూర్తయ్యేవరకు పనులను నిలుపుదల చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో కూటమి నేతలు మెండ రాజారావు, మూకళ్ల భాస్కరావు, జరుగుళ్ల వెంకట రమణమూర్తి, కొణతం శ్రీధర్ పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన చక్ర ధర స్వామి డోలోత్సవాలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి డోలోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువ జామున స్వామివారికి ప్రత్యేక రథముపై దేవుని మాన్యము ప్రాంతానికి తీసుకు వెళ్లి అర్చకులు సత్యం స్వామి, రాజు స్వామి, రాజేష్ స్వాముల ఆధ్వర్యంలో కన్నుల పండువగా కామ దహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం దేవుని మండపం వద్ద డోలారోహణం, వసంతోత్సవం కార్యక్రమం చేపట్టారు . అలాగే స్వామివారి తిరువీధుల కార్యక్రమం అనంతరం చక్రస్నానంతో స్వామివారి డోలోత్సవంలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముందుగా సోమవారం రాత్రి చుట్టుప్రక్కల గ్రామాలతో పాటు జిల్లా కేంద్రం నుండి ఒరిస్సా నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారికి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామం జనసంద్రంగా మారింది. భక్తులకు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇచ్చాపురం రూరల్ ఎస్సై శ్రీనివాసరావు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొందల కృష్ణారావు, పి వి ఎస్ రాంబాబు, పొందల విజయ కృష్ణ లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రభుత్వం నుంచి సహాయం అందించేందుకు కృషి

విశాలాంధ్ర - టెక్కలి : సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రభుత్వ పరంగా సాయం అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్తు దీపాల విభాగంలో పనిచేస్తున్న కార్మికుడు బి.బాలరాజు ప్రమాదవశాత్తు గాయాలపాలై ఇటీవల మరణించాడు. వారి కుటుంబానికి తక్షణ సహాయం కింద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా రూ.50 నగదును అందజేశారు. ఈ మెరుకు శనివారం టెక్కలి పార్టీ కార్యాలయంలో ఈవో జగన్నాథ రావు ఆధ్వర్యంలో మృతుని భార్య ధనలక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బగాది శేషగిరిరావు, కొళ్ల.లవకుమార్, పి.అజయ్ కుమార్ హనుమంతు రామకృష్ణ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రతే లక్ష్యం

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు పరి సరాల పరిశుభ్రతే లక్ష్యమని అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో శనివారం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. సూపర్డెంట్ సూర్యారావు వైద్యులు ఆధ్వర్యంలో ఆసుపత్రి సమీప పరిసరాలను పరిశుభ్రత చేసి, మొక్కలకు నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి పరిసరాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగ్యస్వాములను చేయడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. ఆస్పత్రి సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైద్యాధికారులు, సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఈసిఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పేడాడ కామేశ్వరరావు నూతనంగా రచించిన విఎల్ఎస్ఐ డిజైన్ - ప్రిన్సిపుల్స్ అండ్ అప్లికేషన్స్ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వర రావు శనివారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకం ఆవశ్యకతను వివరిస్తూ ఈసిఈ, ఈఈఈ విభాగాల్లో బిటెక్,ఎంటెక్ కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్న వారికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు సహాయపడే మరిన్ని పుస్తకాలు వ్రాయాలని రచయిత డాక్టర్ పేడాడ కామేశ్వరరావును డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్. శ్రీనివాసరావు, ఆరెన్డీ డీన్ డాక్టర్ డి. శ్రీరాములు, హెచ్ఐడి డాక్టర్ వి.అశోక్కుమార్లు అభినందిస్తూ ఆకాంక్షించారు. భోదన, భోదనేతర సిబ్బంది డాక్టర్ పేడాడను అభినందించారు.

ప్రొజెక్టర్, లాప్టాప్, స్క్రీన్, స్పీకర్స్ పాఠశాలకు వితరణ

విశాలాంధ్ర - రణస్థలం : యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో ఎడ్యుకేట్ ఫార్వర్డ్ వారు శనివారం రణస్థలం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - అర్జునవలస లో స్మార్ట్ క్లాస్ రూమ్ కొరకు అవసరమైన లక్ష రూపాయలు విలువగల ప్రొజెక్టర్, లాప్టాప్, స్క్రీన్, స్పీకర్స్ ను మండల విద్యాశాఖాధికారి ఎ. త్రినాధరావు, బి. లావణ్య మరియు వై. సి.బి - ప్రాజెక్టు డైరెక్టర్ యం.ప్రసాద రావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కరరావు కి అందజేసి స్మార్ట్ క్లాస్ రూమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వై.సి.బి - ఐఎల్పీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి. మాధవి మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల సెక్రటరీ సిహెచ్. జనార్ధన రావు మరియు బెజ్జిపురం యూత్ క్లబ్ కమ్యూనిటీ నిర్వాహకులు వై.శంకరరావు, ఎ. రమణమూర్తి పాల్గొనడం జరిగింది. అలాగే స్మార్ట్ క్లాస్ రూమ్ ఇన్చార్జ్ గా బి. నరసింహులు ని నియమించారు.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
రూ. 85 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శంషాబాద్ రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం రాష్ట్రమంత్రి అచ్చేన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ జీడి పిక్క జంక్షన్ వద్ద జరిగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, కిడ్నీ రీసెర్చ్ హాస్పిటల్లో దయాలసిస్ యూనిట్లు ప్రారంభోత్సవ కార్యక్రమం,పద్మనాభపురం వద్ద గోపాలకృష్ణ మెమోరియల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం,ఎస్ఎంసీ ఫంక్షన్ హాల్ లో జరిగే పీసీఎంఎ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం, పురుషోత్తపురంలో ఎంపీ లాడ్స్ తో మంజూరైన పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఐటీఐ నగర్ వద్ద ఎంపీ లాడ్స్ తో మంజూరైన సీసీ రోడ్స్ శంకుస్థాపన కార్యక్రమం, సాయి కాలనీ వద్ద ఎంపీ లాడ్స్ తో మంజూరైన సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 85 లక్షలు ఎంపి ల్యాండ్స్ తో పలు అభివృద్ధి పనులకు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చుతామని చెప్పారు. చేసిన శంకుస్థాపన పనులను త్వరితగతిన పూర్తి చేసి మరలా తామే ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు పి విఠల్ రావు లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు బి నాగరాజు డొక్కరి శంకర్ కుత్తుం లక్ష్మణ్ కుమార్ బూరెల కృష్ణంరాజు, దడియాల నరసింహులు, దువ్వాడ శ్రీకాంత్, హెంబాబు చౌదరి దితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్దానం బాలుడు

ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన బొడ్డు షణ్ముఖరావు

విశాలాంధ్ర-మందస: మండలం హరిపురం, ఒక మారుమూల పల్లెలో ఉద్దానం మట్టిలో మెరిసాడు ఓ బాలుడు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ (ఐఎంఓ) ఢిల్లీ వారు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించాడు. మందస మండలం, నాతుపురం బొడ్లూరు బాలుడు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతిలో షణ్ముఖ రావు నిర్వాహకుల నుంచి ప్రశంసా పత్రం,మెడల్ అందుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడని ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు తెలిపారు. తన మొదటి అపాయింట్మెంట్ పొందిన నాతుపురం బొడ్లూరు పాఠశాలలో షణ్ముఖరావు 1 నుంచి 4వ తరగతి వరకు చదివాడని, నాలుగవ తరగతిలో ఏపీఆర్ఎస్ ప్రవేశ పరీక్షలో గుంటూరు జిల్లా తాడికొండ గురుకులంలో సీటు సాధించి పదవ తరగతి చదువుతున్నాడని తెలియజేశారు. శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం వంటి కార్పోరేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీపడి సాధించిన ఈ విజయం పట్ల ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు, తల్లిదండ్రులు బొడ్డు జీవన రావు, మోహిని మరియు ఉద్దాన ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బ్రాహ్మణతర్లా హైస్కూల్లో.. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర..

విశాలాంధ్ర-పలాస: ప్రతీ మూడవ శనివారం నాడు జరిగే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం పలాస మండలం, బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ లు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, అనంతరం పాఠశాలకు వచ్చే రహదారికి ఆనుకుని ఉన్న పాత్రుని కోనేరు తోవలో ఇరువైపులా ఉన్న చెత్తను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి తొలగించి అనంతరం బోగన్ విలియా (కాగితం పూలు) మొక్కలు నాటారు. ఆ తరువాత పాఠశాల లోపల ఉన్న చెత్తను ఏరి.. చేతులు శుభ్రపరచడం, తడి - పొడి చెత్తను వేరుచేయడం, వాటిని తిరిగి ఉపయోగించడం తదితర అంశాలు పైన విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, ఎన్జీసీ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది.. ఈశ్వర రావు, పద్మలోచనం, శివప్రసాద్, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, జనార్ధన, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి పాల్గొన్నారు.

దర్జాగా రియల్ వ్యాపారం...

చోద్యం చూస్తోన్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-సోంపేట: రెవెన్యూ అధికారుల చోద్యం... పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సోంపేట మేజర్ పంచాయతీలోను రియల్ వ్యాపారం అనేక అక్రమాలతో ఇష్టానుసారంగా కొనసాగుతుంది. అక్రమాలను అడ్డుకోవల్సిన అధికార యంత్రాంగం కనీసం తొంగి చూడకపోవడంతో రియల్ వ్యాపారులు నిబంధనలకు నీళ్లు వదులుతూ దర్జాగా ఇళ్ల స్థలాలను విక్రయించేస్తున్నారు. తాజాగా సోంపేట శివారున కవిటికి వెళ్లే రోడ్డును ఆనుకుని కొత్తగా సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో వెలసిన లేఅవుట్ పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఉందని స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లేఅవుట్ అభివృద్ధి చేసేందుకు సదరు వ్యాపారులు ధరఖాస్తు చేసుకోవాలి. రెవెన్యూ డివిజనల్ అధికారి, తహశీల్దార్‌లు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర రంగానికి మళ్లిస్తున్నందున సదరు భూమి యొక్క హక్కులు, పత్రాలుసక్రమంగా ఉన్నాయా లేదా లేఅవుట్ వేయుటకు ఈ ప్రాంతం సరైనదా కాదా రెవెన్యూ అధికారులు నిర్ధారణ చేసి అందుకు అనుమతినివ్వాలి. అనుమతులిచ్చేందుకు వ్యాపారులతో స్థల బదలాయింపు చార్జీలు (నాలా టాక్స్) ఖచ్చితంగా చలానా రూపంలో వసూలు చేయాలి. ప్రాథమికంగా చేపట్టాల్సిన ఇటువంటి పనులు కనీసం చేపట్టకుండా భారీ స్థాయిలో లేఅవుట్ వేసి స్థలాలను దర్జాగా విక్రయిస్తున్నారంటే అధికారుల అలసత్వం ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతుంది. ఇదిలా ఉండగా సదరు భూమిని లేఅవుట్‌గా మార్చేందుకు సాంకేతిక అడ్డంకులు ఏర్పడినట్లు తెలుస్తోంది. గతంలో జిరాయితీ భూమి అయినప్పటికీ ప్రస్తుతం ఈ లేఅవుట్ వేసిన భూములు 22ఎ అనగా నిషేదిత భూముల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమస్య పరిష్కారమయ్యేంత వరకు సదరు భూమి యధావిధిగా ఉంచాల్సింది పోయి లేఅవుట్‌గా అభివృద్ధి చేసి ఇళ్ల స్థలాల గుర్తింపుగా మూలల్లో రాళ్లు పాతి అందమైన రంగులు వేసి 18 అడుగుల వెడల్పు, 50 అడుగుల పొడవుతో ఇండ్ల స్థలాలను విభజించి భారీస్థాయిలో మార్కెట్ మేళా కూడా నిర్వహించడం గమనార్హం. ఈ మేళాకు కొందరు ఉద్యోగులు కూడా హాజరై నట్లు తెలుస్తోంది. ఇటువంటి విశాలమైన లేఅవుట్‌లో సుదా నిబంధనలకు తూట్లు పొడుస్తూ కేవలం 23 అడుగుల వెడల్పుతో రోడ్లకు స్థలాలను చూపించడం గమనార్హం. డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి పూర్తిగా కాలువలు లేకపోవడం, విద్యుత్ సౌకర్యాలు అసలు కల్పించకపోవడం వంటి విషయాల్లో నిబంధనలు పూర్తిగా గాలికొదిలేసినా సుదా అధికారులు మొద్దు నిద్ర వీడకుండా అక్రమ రియల్ వ్యాపారానికి ఎంతగా సహకరిస్తున్నారో అర్ధమవుతుంది. పేదవాడు ఇల్లు కట్టుకుంటే అనుమతులు లేవని సుదా అప్రూవల్ కాలేదని ఇంటి చుట్టూ అవసరమైన స్థలం విడిచిపెట్టడం లేదని నానా యాగి చేసే అధికార యంత్రాంగం రియల్ వ్యాపారులకు మాత్రం పచ్చ తివాచీ పర్చడం గమనించదగ్గ విషయం.

నిషేదిత జాబితాలో లేఅవుట్ భూమి?

ఎకరాల విస్తీర్ణంలో వేసిన లేఅవుట్‌ను కొనుగోలుదారులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన వ్యాపారులు సంబంధిత భూమి సర్వే నెంబర్లు నిషేదిత జాబితాలో ఉన్నప్పటికీ కొనుగోలుదారుల వద్ద ఇక్కడ వ్యాపారం విషయంలో మసి పూసి మారేడు కాయ చేస్తున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు భూమి నిషేదిత భూముల జాబితాలో ఉన్నప్పటికీ ముందుగా దాన్ని సరిదిద్దకుండా దళారుల సహకారంతో ఒక్కొక్క స్థలాన్ని దూరాన్ని బట్టి ఏడున్నర లక్షలు, ఆరున్నర లక్షలు, ఆరు లక్షలు చొప్పున ఇప్పటికే విక్రయించేయడం విశేషం. ఇంకా రిజిస్ట్రేషన్లకు వెళ్లకపోవడంతో కొనుగోలుదారులకు అసలు విషయం అర్ధం కావడం లేదని తెలుస్తోంది. సోంపేట మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే భారీస్థాయిలో అక్రమాలు జరుగుతున్నా స్పందించే నాథుడు లేకపోవడం గమనార్హం.

ప్రతిభకు ప్రోత్సాహం...

విశాలాంధ్ర-మందస: మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గవ్వ భీమారావు ప్రతీ ఏడాది యస్ యస్ సి మరియు యన్ యం యం యస్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారని, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యస్ గణేశ్వర రావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది యస్ యస్ సి పరీక్షల్లో కొత్తపల్లి ఉన్నత పాఠశాల నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జీవన్ సింగ్ ఠాకూర్, వై. హారిక, యన్ గణేష్ లకు మరియు గత ఏడాది యన్ యం యం యస్ ఉపకార వేతన పరీక్షకు ఎంపికైన కె. హితేష్, యన్. భార్గవి, కె జ్ఞానేశ్వరి, టి. యామిని, టి. అమృత లకు ప్రతేకంగా బహుమతులు అందజేశారని తెలిపారు. ప్రతీ ఏడాది స్థానిక గణిత ఉపాధ్యాయులు విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సాహించడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. అదే విధంగా కొత్తపల్లి పెద్దలు ధర్మార్పు. హరికృష్ణ, ఈ ఏడాది పదవతరగతి వ్రాస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం శుభపరిణామం అని అన్నారు. విద్యార్థులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి, స్థానిక పెద్దలు నుండి మరిన్ని ప్రోత్సాహకాలు అందుకోవాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం లక్ష్మణరావు, యన్ కిరణ్ కుమార్, యస్ అబ్రహం,పి. రాంబాబు,యం. చిత్రసేను,యం. దామోదరం,జి. గోపాల కృష్ణ, బి. రమేష్ మరియు యస్ హారికలు పాల్గొన్నారు.

రసాయనాలు వద్దు... కాషాయాలే ముద్దు..

ఏపిఎం కూర్మారావు

విశాలాంధ్ర-మందస: గ్రామీణ ప్రాంతంలో రైతులందరికీ వచ్చే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అవగాహన కల్పించి నేల తల్లి ఆరోగ్యం పాడు చేసే రసాయనాలు వద్దు.. కాషాయాలే ముద్దు.. అని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో డి.పి.ఎం. రేవతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల స్వభావాన్ని బట్టి సేంద్రీయ పద్ధతిలో పశువుల ఎరువు, పెంటగత్తము, కుళ్ళిన ఆకులు వ్యవసాయ వ్యర్ధాలతో తయారు అయిన కంపోస్టును ఉపయోగిస్తూ ఘనజీవామృతం, జల జవామృతాలను ఉపయోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని వివరించారు. పంటలకు వచ్చే చీడపీడల నివారణకు రసాయన క్రిమిసంహారక మందులు ఉపయోగించకుండా గోమూత్రం వేప ఆకులు తదితర మిశ్రమాలతో తయారుచేసిన కషాయాలను ఉపయోగించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ, శ్రీరామ్ కుమార్ ,మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో పాటు గ్రామ సంఘాల ప్రతినిధులు వివోఏలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, ఏ.పీ. సీ.ఎన్.ఎఫ్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొన్నుటూరు లో స్వర్ణాంధ్ర... స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-కొత్తూరు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పచ్చదనంతో ఆహ్లాదాన్ని, పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని పొందవచ్చునని పాతపొన్నుటూరు సచివాలయం కార్యదర్శి జన్ని చంద్రమ్మ అన్నారు. గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చంద్రమ్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా కృషి చేయాలని, విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం ఆశయాలను పాటిస్తూ ఒక సామాజిక బాధ్యతగా స్వచ్ఛతకోసం పాటుపడాలని అన్నారు. అనంతరం స్థానిక యువ నేత ఎద్దు సంతోష్ కుమార్ ర్యాలీని ప్రారంభించి, మానవహారం గావించారు. ఉపసర్పంచ్ గుజ్జ రామారావు అందరిచే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ గావించారు. ఉపాధ్యాయులు అందవరపు రాజేష్ పలు నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం కాలుష్య నియంత్రణ సాధిద్దాం వంటి అనేక నినాదాలు చోటు చేసుకున్నాయి. ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు స్వీయ గీతాలను ఆలపించి కార్యక్రమాన్ని రంజింపజేసారు. నేలతల్లి బీళ్ళు పగిలితే ప్రజా గుండె పగలదా, సకలరోగాలకు నీరే నివారణ అందుకే రానీయకు జల సంఘర్షణ అంటూ పలు అంశాలను తన కవితాగానంలో వినిపించి ఆలోచింపజేసారు. అనంతరం ఉపాధ్యాయులు పైసక్కి చంద్రశేఖరం, బొమ్మాళి నాగేశ్వరరావులు ప్రసంగించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అల్లాడ శంకరరావు నేతృత్వంలో పలుచోట్ల మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, గ్రామయువత, మహిళలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రకు అందరు సహకరించాలి

వివిధ శాఖల అధికారులు, సిబ్బంది భారీ ర్యాలీ

విశాలాంధ్ర-సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమైన స్వచ్ఛాంధ్రకు ప్రతి ఒక్కరు సహకరించాలని అధికారులు కోరారు. మండల కేంద్రంలో శనివారం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి మానవహారం ఏర్పాటు చేశారు. మానవ హారంలో ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛాంధ్రకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త చెదారాలు పారవేయకుండా ఏ ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగించకుండా పరిశుభ్రతకు, పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డి శాంతకుమారి, వెలుగు ఏపీఎం రవణమ్మ, ఉపాధి హామీ ఏపీఓ ప్రమీల, ఆర్ఐ కిరణ్‌కుమార్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.